వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 06 జనవరి 2024

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

డిఎంహెచ్ఓ డాక్టర్ కె. నాగరాజు

కడప జనవరి 5, ప్రభాతవార్త

ఈరోజు బద్వేల్ మండలం అనంత రాజు గ్రామ పంచాయతీ అనంత రాజపురం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైద్య శిబిరంలో లభించే మెరుగైన వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొనడమైనది. కార్యక్రమంలో బి. రామసుబ్బారెడ్డి వైయస్సార్ కన్వీనర్, జడ్పిటిసి సభ్యులు చిన్నపోల్ రెడ్డి గ్రామ సర్పంచి గురమ్మ, రమణయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ మండల అభివృద్ధి అధికారిణి,మండల వైద్యాధికారులు డాక్టర్ జోష్నా స్వర్ణలత డాక్టర్ జె. వినయ్‌కుమార్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మల్లేష్ ఎముకల నిపుణులు ఆనందు జనరల్ వైద్య అధికారులు, ఆప్తమాలజి ఆఫీసర్ సి.హుసేనయ్య ఆరోగ్య మిత్ర వరలక్ష్మి, సిహెచ్ఓసి ఏఎన్ఎంస్ ఆశా కార్యకర్తలు.

వేటగాళ్ల చేతిలో బలవుతున్న జాతీయ పక్షులు

ముద్దనూరు, జనవరి 5, ప్రభాతవార్త

ముద్దనూరు మండలంలోని చిన్న దుద్యాల సమీపంలో గల జీఎన్ఎస్ఎస్ కాలువలో నీటి వద్దకు వలస వస్తున్న నెమళ్లను పట్టుకునేందుకు కొందరు వేటగాళ్లు కాలువ పరిసర ప్రాంతాల్లో మత్తు గుళికలను వేసి అవి తిని సృహ కోల్పో యిన నెమళ్లను పట్టుకుంటున్నారని, శుక్రవవారం నాడు పశువులు కాసేందుకు వెళ్లిన స్థానికులు మూడు నెమళ్లు విగతజీవులుగా పడి ఉన్నాయని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగితే మన జాతీయ పక్షి మనుగడ కష్టం అవుతుం దని, నిత్యం వేటగాల్లు ఈ పరిసరాల్లో తిరుగుతుంటారని, వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని వన్య ప్రాణులను రక్షించాలని స్థానికులు కోరారు.

మేడాకు లైన్ క్లియర్

రాజంపేట వైసిపి టిక్కెట్ ఖరారు

సిఎంతో మేడా సోదరుల భేటీ

రాజంపేట అర్బన్, జనవరి 5 ప్రభాతవార్త

రాజంపేట వైసిపి టిక్కెట్ విషయంలో అధిష్టానం క్లారిటి ఇచ్చింది. గత కొన్నిరోజులుగా టిక్కెట్ విషయమై ఏర్పడిన ప్రతిష్టంబనకు తెరపడింది. ఎట్టకేలకు మేడా కుటుంబం అనుకున్నది సాధించింది. సంక్రాంతి తర్వాత శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత మేడా రఘు నాథ్‌రెడ్డి కలిశారు. తాజా సర్వేలో బయటకు వచ్చిన అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. టిక్కెట్ విషయమై రఘునాథ్‌రెడ్డి వైపు అధిష్టానం మొగ్గు చూపినట్లు తెలిసింది. అయితే రఘునాథ్‌రెడ్డి తన అన్న మల్లికార్జునరెడ్డికే ఇవ్వాలని గట్టిగా పట్టు బడినట్లు సమాచారం. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ నాయ కులతో ఉన్న విభేదాల విషయం ప్రస్తావనకు వచ్చినట్లు కూడా తెలిసింది. అన్నింటిని సమన్వయం చేసుకుని అందరితో మాట్లాడి మల్లికార్జునరెడ్డిని గెలిపించుకు వస్తానని రఘునాథ్‌రెడ్డి సిఎంకు గట్టిగా హామీ ఇచ్చారని తెలిసింది. ఎంపి మిథున్‌రెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి నియో జకవర్గం లోని వీరబల్లె, సుండుపల్లె, రాజంపేట, నందలూరు మండలాల్లో ఉన్న విభేదాలకు సంబంధించి అందరి నాయకులతో మాట్లాడి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని తెలిపినట్లు సమాచారం. పైన పేర్కొన్న మండలాల్లో పార్టీకి విభేదాలు ఉన్న విషయాన్ని సర్వేలో వెలుగు చూసిన విషయాన్ని కూడా చర్చించి నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సంక్రాంతి తర్వాత మేడా కుటుం బంలో టిక్కెట్ ఎవరికి అన్న విషయాన్ని అధిష్టానం అధికారికంగా ప్రకటిస్తా రని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విషయం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని మేడా వర్గీయులకు సిఎంఒ నుంచి బయటకు వస్తూనే ఫోన్లు వచ్చి నటు తెలుస్తోంది. కొన్నిచోట్ల సంబరాలు చేసుకున్నట్లు కూడా సమాచారం. త్వర లోనే పార్టీలో ఉన్న అసంతృప్తులు, విభేదాలు తొలగించుకునేందుకు మేడా సోద రులు విస్తృతంగా పర్యటించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలి సింది. 2 రోజుల క్రితం ఐ ప్యాక్ సీనియర్ ప్రతినిధి ఒకరు రాజంపేట నియోజకవర్గంలో పర్య టించి సిఎంకు తుదినివేదిక సమర్పిం చినట్లు సమాచారం తెలిసింది. దీని ఆధారం గానే అసం తృప్తి నేతలతో మాట్లాడాలని సిఎంఒ సూచించినట్లు తెలిసింది.

సంక్షేమ సారథి
జగనన్నకు మళ్లీ పట్టం కట్టాలి

– రూ.3 వేలకు పెన్షన్ పెంచి మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

గాలివీడులో పింఛన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెంలో పింఛన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు / చిన్నమండెం, జనవరి 5(ప్రభాతవార్త):

సంక్షేమ సారథి జగనన్నకు మళ్లీ పట్టం కట్టాలని వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గాలివీడు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో జరిగిన పెన్షన్ల పెంపు నూతన పెన్షన్ల పంపిణీలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డిలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అవ్వాతాతలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరొకరికి పెన్షన్ ఇచ్చేవారు కాదన్నారు. మహనేత వైఎస్ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరి పెన్షన్లను మంజూరు చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి రూ.250 పెంచుతూ నేటికి రూ.3 వేలు అందించి మాట నిలబెట్టుకున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే సమయంలో రాష్ట్రంలో 39 లక్షల పెన్షన్లకు రూ.400 కోట్లు మాత్రమే అందిం చేవారని సీఎం జగన్ ఇప్పుడు 66.34 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నారని, నెలకు రూ.1900 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ఎస్.ఖాదర్‌మొహిద్దీన్, వైస్ ఎంపీపీ-2 శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మీదేవమ్మ, దీప్తి, ఉమాపతిరెడ్డి, కేశవరెడ్డి, ఉమాప్రభాకర్, జానకి, మాజీ ఎంపీటీసీ చిన్నరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ నల్లాబత్తుని వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్లు వెంకటాద్రి, సుబ్బారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, నిజాముద్దీన్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురాం పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నమండెంలో జరిగిన చిన్నమండెం మండల పెన్షన్ల పెంపు మరియు నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీలో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. నెలకు పెన్షన్ల కింద రాయచోటి నియోజకవర్గ పరిధిలో రూ.13 కోట్లు సంవత్సరానికి రూ.150 కోట్లు, నాలుగన్నరేళ్లలో సుమారు రూ.700 కోట్ల నిధులను పెన్షన్ల రూంలో అందించారన్నారు. గతంలో కొత్త పెన్షన్ మంజూరు కావాలంటే ఎవరైనా చనిపోతేనే వచ్చేదన్నారు. జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగం గా తాను పల్లెలకు వెళ్లినపుడు సంక్షేమ పథకాల లబ్దిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు రాజ్యమేలాయన్నారు. జగన్‌పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగన్ పాలనకు చంద్రబాబు పాలనకు బేరీజు వేసుకుని ప్రజలు వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ఆశీర్వదించాలని శ్రీకాం త్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏజాస్‌ఆలీఖాన్, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, ఎంపీటీసీలు రమేష్, వెంకటప్ప నాయుడు, రెడ్డప్ప, శ్రీరాములు, గంగులయ్య, సర్పంచులు ముసలిరెడ్డి, లోకేశ్వరరెడ్డి, జగన్నాథరెడ్డి, రమణ, ఉపసర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిన్న గొడవ హత్యకు దారి తీసింది

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి వంశీధర్ గౌడ్

డిఎస్‌పి వంశీధర్ గౌడ్

బద్వేల్,జనవరి 5 ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలో గురువారం జరిగిన అన్నదమ్ముల హత్య చిన్న గొడవ వల్ల ప్రారంభమై హత్యకు దారి తీసిందని డీఎస్పీ వంశీధర్ తెలి పారు. సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి వంశీధర్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన పసుపులేటి ప్రశాంత్(28),పసుపులేటి సాయికుమార్(25) ముద్దాయిలలో ఒకరైన లకిడి ప్రమోద్ కుమార్ గురువారం 11 గంటల సమయంలో మార్కెట్ యార్డ్ వద్ద గొడవపడి ఒకరినొకరు చంపుకుంటామని పదజాలంతో దుషించుకున్నారు. జరిగిన విషయానిన మనసులో పెట్టుకొని లకీడి ప్రమోద్ కుమార్ వారి తండ్రి విజయ్ భాస్కర్‌కు తమ్ముడు లకిడి వెంకట తరుణ్ తేజకు తెలియజేశారు. అనంతరం లకిడి వెంకట తరుణ్ తేజ్ వారి స్నేహితులైన బీరం రెడ్డి భరత్ కుమార్‌రెడ్డి, గణేష్ మానగుంట ఉదయ్ కుమార్‌ను పిలుచుకొని మూడు ద్విచక్ర వాహనాల్లో ప్రశాంత్ సాయికుమార్ ఎక్కడున్నారని వెళ్లారు.అదే సమయంలో నారాయణరెడ్డి టీ బంకు వద్ద కనపడ్డారు.విజయ్ భాస్కర్ ప్రశాంత్ సాయికుమార్‌లను రోడ్డు మీదికి లాగి కాళ్లతో తన్ని బండరాయితో కొట్టి కత్తితో దాడి చేసి విచక్షణ రహితంగా గాయపరిచారు. దాడిలో ప్రశాంత్, సాయికుమార్ అన్నదమ్ములు ఇరువూరు మృతి చెందారు. సాయికుమార్,ప్రశాంత్, తండ్రి పసుపులేటి వెంకట సుబ్బయ్య ఇచ్చాన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కెసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తు అధికారి యుగంధర్ వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కత్తిని మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పి వంశీధర్ గౌడ్ తెలిపారు.

ఇరువురు అంతర్‌జిల్లా ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

- 14 వాహనాలు స్వాధీనం
- వన్‌టౌన్ సీఐ భాస్కర్‌రెడ్డి

కడప క్రైం, జనవరి 5, ప్రభాతవార్త

కడప, అన్నమయ్య జిల్లాల్లో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న ఇరువురు అంతర్ జిల్లా ద్విచక్రవాహనాల దొంగలను వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ సి.భాస్కర్‌రెడ్డి తెలిపారు. స్థానిక వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వాహనాల దొంగలకు సంబంధించిన వివరాలు తెలిపారు. గత కొంత కాలంగా కడప, అన్నమయ్య జిల్లాల్లో ద్విచక్ర వాహనాలు చోరీ జరుగుతుండడంతో ఎస్పీ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఆధ్వర్యంలో తాను, సీసీ సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు నగరంలోని రిమ్స్ శివానందపురం వద్ద శుక్రవారం సాయంత్రం ఇరువురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిం దన్నారు. వారిని విచారించగా సికె.దిన్నె మండలం ఇందిరానగర్‌కు చెందిన చిన్నాయపల్లె జనార్ధన, కడప నగరం రాజారెడ్డివీధికి చెందిన మొగలిరేకుల నరసింహా చారిగా గుర్తించారు. వీరు రెండు జిల్లాల్లో ఇటీవల కాలంలో 17 ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు విచారణలో తేలిందని వారి వద్ద నుంచి 14 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని మరో 3 రికవరీ చేయాల్సి ఉందన్నారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. దొంగలను అరెస్టు చేయడంలో వన్‌టౌన్ సీఐ రంగస్వామి, సీసీఎస్ ఏఎస్సై శ్రీనివాసులు, హెడ్‌కానిస్టేబుళ్లు పీరూప్రసాద్, భాస్కర్, వెంకటరాజు, కానిస్టేబుళ్లు బాషా, ఖాదర్‌హుసేన్, చంద్ర నారాయణరెడ్డి, మహేష్ పాల్గొన్నారని వీరిని డీఎస్పీ అభినందించడం జరిగిందన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ మహిళా ఉద్యోగి గోల్‌మాల్

కస్టమర్లను బాధితులుగా చేసి దాదాపు రూ.3కోట్ల మేరా స్వాహా
ఎస్పీ, డీఎస్పీకి మొరపెట్టుకున్న బాధితులు
సమగ్రంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చేస్తాం
కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ వెల్లడి

కడప క్రైం, జనవరి 5, ప్రభాతవార్త

బంగారు నగలను తాకట్టు పెట్టించి కస్టమర్లకు వడ్డీ డబ్బులను ఆశగా చూపి ఏకంగా వారినే బాధితులుగా చేసి దాదాపు రూ.3కోట్ల మేరకు కాజేసిన మహిళా ఉద్యోగి బాగోతం కడప నగరంలోని చిన్నచౌకు పరిధిలో చోటు చేసుకుంది. ఆమె వలన నష్టపోయిన కస్టమర్లు తాము మోసపోయూమంటూ ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌ను, కడప డీఎస్పీ ఎండీ షరీఫ్‌ను కలిసి ఆవేదన వెల్లబోసుకున్నారు. ఈ సంఘటనపై సమగ్రంగా విచారించి న్యాయం చేస్తామని కడప డీఎస్పీ తెలిపారు. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నగరంలోని అక్కాయపల్లెకు చెందిన సౌజన్య అనే మహిళ అప్పరా సర్కిల్ సమీపంలోని శ్రీరామ్ ఫైనాన్స్ కార్యాలయంలో క్యాషియర్‌గా పని చేస్తోంది. తమ కార్యా లయానికి వచ్చే కస్టమర్లను ఆకర్శించి తమకు గోల్డ్ లోన్‌లు చేయించాలనే టార్గెట్ ఉంది. ఎవరైనా తమ వద్ద బంగారు ఆభరణాలను తమ సంస్థలో తాకట్టు పెట్టి డబ్బులు తీసుకోవాలని తద్వారా తాము మరలా వడ్డీ వేసి నెల రోజులలోపు లేదా 15 రోజులు, వారలంలోపు విడిపిస్తామని నమ్మబలికించేవారు. ఈ క్రమంలో బాధి తులు ఆమె మాటలు నమ్మి వడ్డీలకు ఆశపడి తమ వద్ద ఇళ్లలో దాచుకున్న బంగారు ఆభరణాలను తీసుకుని వచ్చి రుణాలను పొందేవారు. ఆ డబ్బులలో కొంత తాము మరికొంత మహిళా ఉద్యోగి తీసుకునేది. చాలా రోజుల నుంచి కస్ట మర్లకు ఈ విధంగా బంగారు ఆభరణాల తాకట్టు వ్యవహారం ఎవరికీ తెలియ కుండా నడిపింది. కొందరు కస్టమర్లు తమ బంగారు ఆభరణాలను తాకట్టు నుంచి విడిపించాలని నిలదీశారు. కొందరు తమ బంగారు ఆభరణాల తాకట్టు గురించి సంస్థ అధికారులకు తెలియజేస్తామని వెళ్తే వారు సంస్థ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. తమ పేరుతోనే బంగారు ఆభరణాలు తాకట్టు, లోన్ ఉందని తామే లోన్ చెల్లించి బంగారు ఆభరణాలను విడిపించుకుని వెళ్లాలని తేల్చడంతో ఖంగుతిన్నారు. ఈ విషయంపై మహిళా ఉద్యోగి సౌజన్యను నిలదీసేందుకు బాధితులు ప్రయత్నిస్తే గత నెల 16వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె భర్త నిత్యానందరావు చిన్నచౌకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు సౌజన్య ఆచూకీ కోసం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈక్రమంలోనే బాధితులు ఆమె నుంచి తమకు రుణాలను చెల్లింప జేసి తగిన న్యాయం చేయాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి న్యాయం చేస్తామని శుక్రవారం తమ కార్యాలయంలో విలేకరులకు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గిరీష పియస్

రాయచోటి,జనవరి05,ప్రభాత వార్త :

శుక్రవారం తాడేపల్లె క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నవరత్నాలు-ద్వైవార్షిక నగదు జమ మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది అందని వారికి లబ్ది అందించడంలో భాగంగా బటన్ నొక్కి నేరుగా అబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ గిరీష పియస్ డిఆర్ డీఏ పీడీ సత్యనారాయణ, జియస్‌డబ్ల్యూ ఎస్ఏఒ మనోహర్‌రాజు, డ్వామా పిడి మద్దిలేటి వివిధ సంక్షేమ శాఖల అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీష పియస్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన లబ్దిదారులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు. నవరత్నాలు -ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన వారం దరికీ నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాలో 15802 మంది లబ్దిదారులకు గాను రూ.615.93 కోట్ల లబ్ది చేకూరడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది పొందని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ అన్నమయ్య జిల్లాలో వైయస్ ఆర్ నేతన్న హస్తం ద్వారా 26 మంది లబ్దిదారులకు 6.24 లక్షలు, ఈబీసీ నేస్తం ద్వారా 190 మందికి గాను 28.50లక్షలు, జగనన్న చేదోడు ద్వారా 470 మం దికి గాను 47లక్షలు, జగనన్న అమ్మవడి కింద 2480 మందికి గాను 352. 99 లక్షలు, వైయస్ఆర్ వాహన మిత్ర ద్వారా 155 మందికి గాను 22.30లక్షలు, వైయస్ఆర్ కళ్యాణ మస్తు ద్వారా 62 మందికి గాను 53.90లక్షలు వైయస్ఆర్ కాపు నేస్తం ద్వారా 58 మందికి గాను 8.70లక్షలు, లబ్ది చేకూరడం జరిగిందన్నారు. ఇందులో రైస్ కార్డులు 479 మందికిచ ఆరోగ్యశ్రీ కార్డులు 2149 మందికి, హౌస్ సైట్ పట్టాలు 2923 మందికి, పెన్షన్ కార్డులు 3210 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో నవరత్నాలు -ద్వైవార్షిక నగదు జమ కింద అర్హులైన 15802 మందికి రూ.615.93 కోట్ల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ గిరీష చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.

పరిశ్రమలు లేవు.. యువతకు ఉపాధి లేదు..

– రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు



అన్నమయ్య ప్రతినిధి – ప్రభాతవార్త

రాష్ట్రం భౌగోళికంగా పరిశ్రమలకు అనుకూలమైనా రాష్ట్రంలో పాలనా నిర్ణయాల తీరు కారణంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటు కాక యువతకు ఉపాధి లేకుండా పోతుందని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు తెలిపారు. శుక్రవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక బీభత్సంతో మౌళిక సదుపాయాల కల్పనలో అధమస్థాయికి రాష్ట్రం చేరుకుంటున్నదన్నారు. పంచాయితీల హక్కుల హననంతో పంచాయితీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామాల పరిపుష్టికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం సిఫారసు మేరకు నేరుగా పంచాయితీలకు నిధులు ఇస్తుందని, ఇప్పటివరకు 9వేల కోట్ల మేర నిధులు ఇస్తే అవన్నీ దారి మళ్లాయన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళింపు కారణంగా ఈ వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్లో 60శాతం పైగా కోత విధించారని, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో 50 శాతం పైగా కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక బీభత్సం అదుపు లేకుండా ఉన్నదని, ఆధికారిక, అనధికారిక పెండింగ్ బిల్లులు కలుపుకొని రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో పూర్తిగా వైఫల్యం కనిపిస్తుందన్నారు. జాతీయ రహదారులను కేంద్రం అద్భుతంగా నిర్వహిస్తున్నదని, అయితే రాష్ట్రంలో రహదారులు మొత్తం గుంతలమయంగా మారి ప్రయాణం ప్రాణ సంకటంగా మారుతున్నదన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ లోపభూయిష్టంగా తయారైందన్నారు. రాష్ట్రంలో కరవు పరిస్థి తులు దయనీయస్థితికి చేరుకున్నాయని, 30లక్షల ఎకరాల భూమి సాగుకు నోచుకోని పరిస్థితి ఉందని, 15వేల కోట్ల విలువైన పంటను వేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశంలోనే రైతుల ఆత్మహత్యలలో రాష్ట్రం మూడో స్థానంలో ఉంద న్నారు. గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ, గుండ్లకమ్మ, గుండ్రేవుల, తోటపల్లి వంటి ప్రాజెక్టులు పూర్తి చేయడంలో వైఫల్యం నెలకొం దన్నారు. కార్య క్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జయప్రకాష్‌నారాయణ వర్మ, రైల్వేకోడూరు అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు, బిజెవైఎం రాష్ట్ర నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

33/ 11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి .... 2లో

సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 5, ప్రభాతవార్త

మామిడి పఉ్రూత దశలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు వస్తాయని ఉద్యానవన శాఖాధికారి నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దిన్నె పాడు, బి.ఎర్రగుడి గ్రామాల్లో మామిడి తోటలను ఆమె పరిశీలించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్లపూత దశలో, తేనమంచు పురుగు, బూడిద తెగులు, మసి తెగులు, పక్షికన్ను తెగులు ఆశించే అవకాశం ఉందని వీటిని నివారించాలంటే మోనో క్రోటోఫాస్, మ్యాంకోజెబ్ పిచికారి చేయాలన్నారు. పూత దశలో తేనమంచు పురుగు తామర పురుగు ఎక్కువగా ఆశించే అవకాశం ఉందని రైతులు ఈ నెలల్లో సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పది సంవత్సరాలు నిండిన చెట్లకు యూరియా, పొటాస్ వేయాలన్నారు. ఫిబ్రవరి, మార్చిలో నీటి తడులను 15రోజులకు ఒక సారి పెట్టాలన్నారు. ఈ రెండు నెలల్లో గోలికాయ దశ నుంచి నిమ్మకాయ దశలో ఉన్నప్పుడు తొడిమ కళ్లు తెగులు ఆశించవచ్చన్నారు. దీనికి నివారణ అమిస్టార్ లేదా నాటలివో పిచికారి చేస్తే పిందె నిలబడుతుందన్నారు. రైతులు ప్రతి రోజు మామిడి పూత ఏ దశలో వస్తున్నది గమనించాలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది హరిత, రమేష్‌రెడ్డి, అనూషా, పావని పాల్గొన్నారు.

ప్రభుత్వం మెగా డీఎస్సీ విడుదల చేయాలి

కడప ఎడ్యుకేషన్, జనవరి 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీని విడుదల చేయాలని విద్యార్థి యువజన సంఘం నాయ కులు డిమాండ్ చేశారు. నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో వారు మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలో ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్‌క్యాలెండరు, ఏటా డీఎస్సీ నిర్వహిస్తానని నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చారని తీరా అధికారంలోకి వచ్చాక ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదని అంటే రాష్ట్ర ప్రభుత్వానికి నిరు ద్యోగులు పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో 25వేల పోస్టులలో డీఎస్సీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, సునీల్‌కుమార్, పీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు భాస్కర్ పాల్గొన్నారు.

ఆర్ఎస్‌వైఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కడప ఎడ్యుకేషన్, జనవరి 5, ప్రభాతవార్త

ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన 2024వ సంవత్సరం క్యాలెండరును కడప నగరంలోని కాగితాల పెంటలోని ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి రావా ల్సిన న్యాయమైన బడ్జెట్ వాటాలు, ఉద్యోగాలలో కోటా ఇవ్వకుండా విభజన హామీలను అమలు చేయకుండా కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించకుండా రాయల సీమలోని వలసలను నివారించి నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని జగన్ సర్కారు, కేంద్రంలోని మోదీ సర్కారు రెండూ రాయల సీమ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, నగర నాయకులు మహేష్, సూరిబాబు, బాలాజీ, ఆకాష్, కిరణ్, సింహాద్రి పాల్గొన్నారు.

అయోధ్యరాముల అక్షింతలు పంపిణీ

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 5, ప్రభాతవార్త

శ్రీనివాసనగర్‌లో బీజేపీ ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు డిస్కో రమణయ్య ఇంటి వద్ద నుంచి శుక్రవారం అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు ఇంటింటికి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చలపతిరావు, పట్టణ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా అరికట్టాలి..

జమ్మలమడుగు, జనవరి 5, ప్రభాతవార్త

జమ్మలమడుగు పట్టణంలో ముద్దనూరు రోడ్డులోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఎవరో ఒకరికి వెయ్యి విరగడం, తలకు దెబ్బలు తగలడం వంటివి జరగడం వాహనదారులు, పాదాచారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఆర్డీవో కార్యాలయం ఎదురుగా వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సెక్టోరియల్ అధికారి

జమ్మలమడుగు, జనవరి 5, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం జనరల్ ఎలక్షన్ రూట్ నంబరు 24కు సంబంధిం చిన మండల వ్యవసాయ అధికారి సెక్టోరియల్ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి కె.తిమ్మాపురం, రాజుగురు వాయపల్లె గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ బూతులను పరిశీలించి తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారి ఎం.వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆయా పోలింగ్ స్టేషన్ నెంబర్లు సక్రమంగా ఉన్నాయా అలాగే పోలింగ్ స్టేషన్‌లో కనీస వసతులు ఫర్నీచర్, రూట్ మ్యాప్ అంశాలు పరిశీలించారు. ఎక్కడైనా సమస్యలుంటే మరమ్మతులు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ వీఆర్వో శివ ప్రసాద్, బీఎల్ఓ అనిధర్, సిబ్బంది కీర్తి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్యను కలిసిన టిడిపి నాయకులు

కడప వైద్యవిభాగం, జనవరి 5, ప్రభాతవార్త

నగరంలోని వైసీపీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య తెదేపాలో చేరిన శుభ సందర్భంగా ఆయన నివాసానికి శుక్రవారం తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకులు ఆలం ఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డిలు వెళ్లి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కడప జిల్లా ఈడిగ(గౌడ) అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

కడప వైద్యవిభాగం, జనవరి 5, ప్రభాతవార్త

కడప జిల్లా ఈడిగ గౌడ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం స్థానిక విశ్వేశ్వరయ్య భవన్‌లో గౌడ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ సంక్షే మ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి మాట్లాడుతూ బీసీ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడం జరిగిందని కడప నగరం నడిబొడ్డున పాత రిమ్స్‌లో ప్రభుత్వం 20 సెంట్లు స్థలాన్ని కేటాయించి అందులో ఐదు కోట్లకు పైగా డబ్బులు వెచ్చించి నాలుగు అంతస్తుల భవనాన్ని బీసీలకు కానుకగా ఈ ప్రభుత్వం సహాయం చేసిందన్నారు. అందరం సమావేశాలు కానీ శుభ కార్యాలు కానీ చేసుకోవడానికి నూతన భవనం మనకు అన్ని విధాలుగా ఉపయోగపడు తుందన్నారు. కడప జిల్లా ఈడిగ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కంపరాజు రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ నేత కార్మికులతో పాటు మా గీత కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన కుటుంబ యజమానికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆదరణ పథకం కింద నీరా(కళ్లు) సేకరించడానికి మోపెడ్స్ మంజూరు చేయాలని విన్నవించారు. అనంతరం గౌడ సంఘం నాయకులను కాలువలతో, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం కోశాధికా రి మునిరత్నం గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం గౌడ్, అసోసియేట్ ప్రెసి డెంట్ ఓబులేసు గౌడ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు గౌడ్, యువత అధ్యక్షులు జగదీష్, జగదీష్ గౌడ్, పబ్లిక్ సెక్రటరీ పి.సుబ్బయ్య గౌడ్, మహిళా గౌరవ ధ్యక్షురాలు శారదమ్మ, మహిళా అధ్యక్షురాలు రాధిక, డైరెక్టర్లు, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

కడప వైద్యవిభాగం, జనవరి 5, ప్రభాతవార్త

కడప నగరం ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న సుభాన్ బాషా కార్యాలయం వద్ద పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. 1978వ బ్యాచ్‌కు చెందిన సీఎస్ఐ హైస్కూలు పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సుభాన్ బాషా, విజయ్‌కుమార్, రఫీ, సుకుమార్, అబ్దుల్, కరీం, శ్రీనివాసులు అన్నదానం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా అన్న దానం గొప్పదని ఈ శుభ సందర్భంగా అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

బాల ఉత్సవం ఏర్పాటు ప్రశంసనీయం

కడప వైద్యవిభాగం, జనవరి 5, ప్రభాతవార్త

కడప జిల్లాలో మొదటి సారిగా బాలోత్సవం ఏర్పాటు చేయడం అభినందనీయమని మహిళా శిశు సంక్షేమ డైరెక్టర్ రోహిణి అన్నారు. కడప నగరం మరియాపురం సెయింట్ జోసెఫ్ హైస్కూలులో బాలోత్సవం కార్యక్రమం సందర్భంగా విద్యార్థి విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. ప్రతిభను గురించి ఇలాంటి బాలోత్సవం అవసరమని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో బాల ఉత్సవ అధ్యక్షులు కార్యదర్శి గోపాల్, లక్ష్మీరాజా, గౌరవ అధ్యక్షులు నాగ మునిరెడ్డి, మల్లారెడ్డి, రాయల్ కరీముల్లా, పాలెం మహేష్‌బాబు, రంగ నాయ కులు, సుజన్‌కుమార్, విశ్రాంత ఆర్జేడీ అధికారి పిచ్చయ్య చౌదరి పాల్గొన్నారు.

గౌరవ వేతనం వద్దు..కనీస వేతనం ఇవ్వాలి

చాపాడు, జనవరి 5, ప్రభాతవార్త

గౌరవ వేతనం మాకొద్దు కనీస వేతనం ఇవ్వాలని అంగన్‌వాడీలు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట 25వ రోజు సమ్మెలో పాల్గొన్నారు. అంగన్వాడీలకు మద్దతుగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు గాలి చంద్ర మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనం 26వేలకు పెంచడంతో పాటు సుప్రింకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలుచేయాలని, గత 25రోజులుగా అంగన్వాడీలు వివిధ రూపాలుగా సమ్మె చేస్తున్నప్పటికి వారి గోడు పట్టించుకునే నాధుడు లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్ల సాధనకు అంగీకరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సుజాత, శ్రీదేవి, సరస్వతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణి

ప్రొద్దుటూరు, జనవరి 5, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం సూపర్‌బజార్ వీధిలోని ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో బుషారి హెల్పిం గ్ హ్యాండ్ కువైట్(బుషారి (గ్రూప్) వారి సహకారంతో శుక్రవారం బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 40వ వార్డుకు చెందిన శిలపోగు రామలక్ష్మమ్మకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం 6మంది నిరుపేద కుటుంబాలకు 16రకాల నిత్యావసర సరుకులు పంపిణి చేస్తున్నట్లు వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లా డుతూ బుషారి రెడ్ బుల్ కంపెనీ వారిని అడుగగానే వెంటనే స్పందించి వారు సహాయం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుధామని, గుర్రప్ప పాల్గొన్నారు.

లక్కీ డిప్ విజేతలకు బహుమతులు అందించిన ఆర్టీసీ డీఎం

ప్రొద్దుటూరు, జనవరి 5, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో ప్రొద్దుటూరు నుండి ఆళ్లగడ్డ వరకు తిరిగే బస్సులలో ప్రయాణించే వారికి లక్కి డిప్ పొకర్యాన్ని ఏర్పాటుచేసిన సంగతి తెలి సిందే. అందులో ప్రయాణించిన ప్రయాణికులకు ప్రథమ బహుమతి మేధాఘన, రెండవ బహుమతి మేరి, మూడవ బహుమతి మోహన్ రెడ్డిలకు దక్కాయి. ఈ సంధర్భంగా డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి లక్కి డిప్ విజేతలకు శుక్రవారం బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ లావణ్య పాల్గొన్నారు.

నేడు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 5, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు గీతాశ్రమంలో జనవరి 6వ తేదిన సాయంత్రం 5గంటలకు విశ్వహిందూ పరిషత్ వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం 5000మందితో పిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ధార్మిక ప్రవచనం చేయడానికి విశిష్ట వ్యక్తులు బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీరామ మూర్తి సనాతన ధర్మవారధి శివశక్తి అధ్యక్షులు, వ్యవస్థాపకులు కరుణాకర్ సుగ్గన, హిందూ జనశక్తి వ్యవస్థాపకులు శ్రీలలిత్ కుమార్, శివశక్తి ప్రధాని కార్య దర్శి చెట్లపల్లి కళ్యాన్‌కుమార్ పాల్గొననున్నారని విశ్వహిందూ పరిషత్ ఒక ప్రకటన లో తెలిపారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 5, ప్రభాతవార్త

స్థానిక ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న గుర్రం నరసమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో మేఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ చైర్మెన్ లక్ష్మన్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహిం చారు. నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల భిక్షాటన

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 5, ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులు తమ నిరసనలో భాగంగా 11వ రోజు స్థానిక మున్సి పల్ కార్యాలయం వద్ద భిక్షాటన చేపట్టారు. దాంట్లో వచ్చిన డబ్బులతో మున్సిపల్ కార్యాలయంలో నడిరోడ్డు మీద భోజనం చేశారు. పట్టణ కార్యదర్శి కుందవరం సాల్మన్, పట్టణ అధ్యక్షులు చంటి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె, ఆందోళనలు దీర్ఘకాలం కొనసాగడానికి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది, ముఖ్యమంత్రిదే బాధ్యత అని, న్యాయసమ్మతమైన సమస్యలను అంగీకరించి సమ్మెకు ముగింపు పలకాలని కార్మికులు,ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తున్నదన్నారు.

పేదల ఆకలి తీర్చడమే వైసిపి ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో అభివృద్ధి కంటే పేద ప్రజల ఆకలి తీర్చడమే వైసిపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక జిన్నారోడ్డులో, సాయంత్రం స్థానిక వెంకటేశ్వర కొట్టాల రిషి అపార్ట్‌మెంట్ కూడలిలో మొత్తం 15వార్డులకు సంబంధించి నిర్వహించిన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా పెంచిన 3వేల రూపాయలు అందు కుంటున్న పింఛన్ లబ్దిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులకు పింఛన్ డబ్బులు ఎన్నో అవసరాలకు ఉపయోగపడుతుందని లేకపోతే ఎన్ని ఇబ్బందులు ఎదర్కుంటారో తనకు తెలుసుఅన్నారు. ఎందుకంటే తానుకూడ పేదరికంలో జీవనం కొనసాగించిన వాడినని తెలిపారు. అందుకే రాష్ట్రంలో అభివృద్ధి కన్నా సంక్షేమమే ప్రధానమని జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఈ నేపథ్యంలోరాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో రెండు లక్షల 50వేల కోట్ల రూపాయలను నేరుగా ఖాతాలలో నగదు జమచేసిందన్నారు. ఒక పింఛన్ పంపిణీలోనే చంద్రబాబు పాలనకు జగన్ పాలనకుఎంతో వ్యత్యాసం ఉందని తెలిపారు. చంద్రబాబు పాలనలో ఐదు ఏళ్లకు కలిపి 64వేలు పింఛన్ అందించగా జగన్ పాలనలో ఒక లక్ష 64వేల రూపాయలు అందించారని గుర్తుచేశారు. 65ఏళ్ల నుండి 60ఏళ్లకే తగ్గించి మరింతమందికి పెన్షన్ అందించారన్నారు. రాబోయే ఎన్నికలలో వైసిపి మెనిఫెస్టోలో వృద్ధాప్య పింఛన్‌లను ఐదు వేల రూపాయలకు పెంచాలని సీఎం జగన్‌కు విజ్ఞప్తిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగశేశారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కమీషనర్ సివి రమణయ్య, కౌన్సిలర్లు జీలానిబాషా, ఎంవి సుబ్బారెడ్డి, రేవతి, 19వ వార్డు ఇంచార్జ్ నీలాపురం చాంద్‌బాష, ద్వార్శల భారతి, పిట్టా బాలాజి, అరుణదేవి, రావులకొల్లు అరుణ, అనిల్‌కుమార్,డీలర్ అంజి, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, వైసిపి నాయకులు రావులకొల్లు నాగేంద్ర, మాజీ కౌన్సిలర్ సొరిసుబాష్‌రెడ్డి, దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగలక్ష్మి, నరసింహారావు పాల్గొన్నారు.

పెంచిన పింఛన్ పంపిణి చేసిన కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష

ప్రొద్దుటూరు, జనవరి 5, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డు శ్రీనివాస్‌నగర్లఓ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వృద్ధులకు పెంచిన పింఛన్ 3వేల రూపాయలను కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష పంపిని చేశారు. ఎన్నడూ లేని విధంగా ఈ రోజు జగనన్నా ఇచ్చిన మాట ప్రకారంగా 3000రూపాయలు పెన్షన్లు అందిస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రం కూడ ఇంత మొత్తాన్ని ఇవ్వడం లేదని కేవలం జగనన్న తోనే సాధ్యం అని ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా వాలంటీర్స్ ద్వారా ఇంటి వద్దకే పెన్షన్ అందించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు తెలిపారు. జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మరియు అవసరం ఎంతో ఉందని ప్రజలు స్వచ్ఛందంగా తెలపడం సంతోషకరమన్నారు. అదేవిధంగా ఆయన వార్డులోని కాలువలలో పూడికలు తీతీపై వాకబు చేశారు. ఈ సమస్య ఉన్న నేరుగా తనకు ఫోన్ ద్వారా తెలియజేయాలని తక్షణమే పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రిని కలిసిన సిద్దారెడ్డి

రాయచోటి,జనవరి05,ప్రభాత వార్త

వైసిపి పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడుడిగా నియమించడం పట్ల బన రెడ్డి సిద్దారెడ్డి విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని వైయస్ జగన్ మోహన్ రెడ్డిని శుక్రవారి కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా తెలియజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చి వచ్చే ఎన్నికల్లో వైసిపినీ తిరిగే అధికారంలోనికి తెచ్చే విధంగా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. నవరత్నాల ద్వారా ఎంత మేలు జరిగిందో ప్రజలకు వివరించే విధంగా ప్రజల్లోనికి తీసుకెళతానిని తెలిపారు.

ప్రారంభానికి ముస్తాబైన వందపడకల ఆసుపత్రి

రాయచోటి, జనవరి05, ప్రభాత వార్త :

రాయచోటి పట్టణంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భదనం నేడ ప్రారంభానికి ముస్తాబు అయింది. రూ.24.50 కోట్ల వ్యయం చేసి అధునాతన వస్తువులతో నిర్మించారు. కార్పోరేట్ స్థాయి వైద్యం అందివ్వడానికి అందుబాటులోకి తీసుకొచ్చారు. దశాబ్దాల నుండి ప్రజలు ఎదురు చూస్తున్న ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావడం పేద మద్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని అలాగే ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డిలు నేడు ఈ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తున్నారు.

33/ 11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

మైదుకూరు రూరల్,జనవరి 05,ప్రభాతవార్త:

మైదుకూరు మండలం లోని జీవి సత్రం కూడలి వద్ద 33/11 కె.వి నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, వై.యస్.ఆం.సి.పి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి,ప్రారంభించారు అనంతరం మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శెట్టిపల్లి రుఘురామి రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన విద్యుత్ అందించాలని ఉద్దేశంతో జీవి సత్రం ఏరియాలో 3.5 కోట్ల రూపాయలతో ప్రభుత్వం నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడమైనదని జీవి సత్రం కూడలి వద్ద 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మించడం వల్ల నంద్యాలం పేట సబ్ స్టేషన్ నందు ఓవర్ లో సమస్య పరిష్కరించడమే కాకుండా ఈ సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల సుమారూ 1500 గృహ వినియోగదారులకు,1000 మంది వ్యవసాయ వినియోగదారులకు లో వోల్టేజ్ ప్రాబ్లం తొలగి మెరుగైన విద్యుత్ ఇవ్వడం సాధ్యమెందన్నారు. 11 రె.వి సత్రం ఫీడర్ ద్వారా జీవి సత్రం పరిసర ప్రాంత వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా చేయడం 11 కె.వి జాండ్లవరం ఫీడర్ ద్వారా జాండవరం,బసవాపురం,డి.ఎల్.నగర్ గ్రామాలలోని గృహ మరియు వ్యవసాయ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ఇవ్వడం 11 కె.వి తువ్వపల్లి ఫీడర్ ద్వారా తువ్వపల్లె,విపురాపురం.మూడుమాళ్ల గ్రామాలలోని గృహ మరియు వ్యవసాయ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ఇవ్వడం సాధ్యమెందని 11 కె.వి విపురాపురం ఫీడర్ ద్వారా విపురాపురం గ్రామానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల వైయస్సార్సీపి నాయకుళ/,కార్యకర్తలు,మైదుకూరు మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యుత్ సమస్యను పనిష్కరించడం వల్ల నాణ్యతమైన విద్యుత్ అందించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గారికి స్థానిక రైతులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

టీడీపీలో చేరిన ఖాజీపేట-3 ఎంపీటీసీ..

ఖాజీపేట జనవరి 5, ప్రభాతవార్త

మండలంలో టీడీపీ బలం పుంజుకునే దాశగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఖాజీపేట 3 వైకాపా ఎంపిటిసి దుగ్గిరెడ్డి సిద్దుగారి చంద్రభాస్కర్ రెడ్డి, ఖాజీపేటకు చెందిన గంగిరెడ్డి రాజేష్ కుమార్ రెడ్డి(చిన్న) లను పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు వీరి అనుచర వర్గం దాదాపు 200 కుటుంబాల తెదేపా తీర్థం పుచ్చుకున్నాయి.ముందుగా సుంకేసుల అంజనేయ స్వామి గుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలె నిర్వహించి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ మాట్లా డుతూ ఖాజీపేట మండల అభివృద్ధ గేరించి ముఖ్యంగా సుంకేసుల పరిష్కా రానికి ప్రశ్నించగా పార్టీ నుండి సస్పెండ్ చేశారని మండలంలో కుప్పలు తెప్పలు గా పేరుకుపోయిన సమస్యల పరిష్కారాల పైన వైకాపా నాయకులకు చిత్తశుద్ధ లేదని

పశుగ్రాస విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి, జనవరి 5, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పశువులను ఆదుకునేందుకు సబ్సిడీతో అందిస్తున్న పశుగ్రాసం విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలికిరి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకట మునినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం గుట్టపాలెం పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి అధ్యక్షతన రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు మాట్లాడుతూ కలికిరి మండలానికి 13 టన్నులు పశుగ్రాస విత్తనాలు మంజూరు కాగా 75% రాయితీతో మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఆయా పంచాయతీ పరిధిలో ఉన్న ఆర్‌బీకే కేంద్రాల్లో సంప్రదించి విత్తనాలు పొందవచ్చన్నారు.

జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరం విజయవంతం

– ఎంపీడీవో గంగయ్య

కలికిరి, జనవరి 5, ప్రభాతవార్త:

మండలంలోని కలికిరి పంచాయతీలోని సచివాలయం-1 లో శుక్రవారం స్థానిక సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన వైద్యశిబిరం విజయవంతమైనట్లు ఎంపీడీవో గంగయ్య తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్‌లు హాజరయ్యారు. శిబిరంలో 314 మంది రోజులు హాజరయ్యారు. దీంతో వవైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న వారు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.లోకవర్ధన్, ఈవోఆర్డీ పరశురాం, మేడికుర్తి వైద్యాధికారి డా.చిన్న రెడ్డప్ప, కలికిరి సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా.పవన్‌కుమార్, సీహెచ్‌వో ఇందిరాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్ఎంలు రాజేశ్వరి, సరిత, పార్వతి, ఫార్మాసిస్ట్ భారతి, ల్యాబ్‌టెక్నీషియన్ సందీప్, సచివాలయం ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు ఆశా కార్యకర్తలు కలికిరి పంచాయతీ సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కన్నెమడుగు జగనన్న ఆరోగ్య సురక్షకు స్పందన

తంబళ్లపల్లె, జనవరి 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో శుక్రవారం కన్నెమడుగులో జరిగిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు సర్పంచ్‌లు శ్యామలమ్మ, జ్యోతి, ఎంపీటీసీ మహేష్, వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, ప్రత్యేక ఆహ్వానితుడు చిన్నరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన రోగులకు డాక్టర్ మునికుమార్ ఆధ్వర్యంలోని నలుగురు డాక్టర్ల బృందం రోగులకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరమైన రోగులను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, కార్యదర్శి సుశీల, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కరాజుపల్లెలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

తంబళ్లపల్లె, జనవరి 5, ప్రభవార్త:

తంబళ్లపల్లె మండలం కుక్కరాజుపల్లె, రెడ్డికోట పంచాయతీలలో శుక్రవారం వికసిత్ భారత్ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను ఎంపీడీవో సురేంద్ర నాథ్, సుజాత, ఏపీవో అంజనప్ప, సీసీ బద్రీ, ఏఈఓలు గ్రామ సభలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల క్యాలెండరు ఆవిష్కరణ, ఆధునిక వ్యవసాయంపై డ్రోన్ ప్రయోగం ప్రధాని మోదీ సందేశం, అభివృద్ధి పథకాలపై లఘు చిత్రం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనోహర్‌గౌడ్, సర్పంచ్ నారాయణ, సింగల్‌విండో అధ్యక్షుడు భార్గవరెడ్డి, వీఆర్వో శ్రీనివాసులు, సచివాలయ అధికారులు, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న సురక్ష

రామసముద్రం, జనవరి 5 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం మినికి సచివాలయంలో నిర్వహించిన సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ జమున సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ జగనన్న సురక్ష పేరుతో పేదలకు వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రజా ఆరోగ్యపరిరక్షణ కోసం జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు. పేదవాడినకి కార్పోరేట్ వైద్యం కాలగానే ఉండేదని నేడు ప్రజలు చెంతకే ఆ స్థాయి వైద్యాన్ని తీసుకువచ్చిన ఘనత జగనన్నకు దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సనర్పంచ్, ఎంపిటిసి పార్వతమ్మ, ఎంపిపి కుసుమకుమారి, కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ నందరెడ్డి, బిసి నాయకులు గెవెన్న, రాధారెడ్డి, సుభాష్, ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి సుధాకర్‌రెడ్డి, డాక్టర్ లీలా, ఉమాదేవి, డాక్టర్‌లు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటింటికి శ్రీరామ అక్షింతలు అందజేత

ములకలచెరువు, జనవరి 5 ప్రభాతవార్త :

అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరం ప్రతిష్ఠం ఉత్సవాలు ఈనెల 22న నిర్వమించనున్నారు. ఈ నేపథ్యంలో అయోధ్య శ్రీరామ మందిర ప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఇంటింటికీ వెళ్ళి శ్రీరాముడి ఫోటో, అక్షింతలు అందజేశారు. ఇంటింటికి వెళ్ళి కమిటీ సభ్యులకు అక్షింతలు అందించారు. ఈనెల 22న ప్రతి ఇంటి ముందు 5దీపాలు వెలిగించి రామకీర్తనలు ఆలపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.రామచంద్ర, ప్రభాకర్, శ్రీనివాసులురెడ్డి, రెడ్డప్పరెడ్డి, వెంకటరమణ, విద్యాసాగర్, రమణ, గోవిందు, వెంకటనారాయణ, లక్ష్మిదేవి, భజన బృందాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల రూరల్, జనవరి 5, ప్రభాతవార్త ః

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ సుశీల అన్నారు. పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే వేడుకలను అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ కళశాల అసోసియేట్ డీన్ ఎం.వి.ఎస్.నాయుడు మాట్లాడుతూ కళాశాలలో అన్నిసౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో అధ్యాకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెకు రాజకీయ పార్టీలు మద్దతు

మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :

పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద చేపడుతున్న సమ్మెకు శుక్రవారం వివిధ రాజకీయ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్‌లు కార్మికులు సమ్మె దీక్షలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీకి చెందిన రాజంపేట పార్లిమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, రాటకొండ మధుబాబులు కార్మికుల సమ్మెలో పాల్గొని మద్దతు పలికారు. కాంగ్రెస్ పార్టీ తరపున మదనపల్లె నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ తన అనుచరులతో కలసి కార్మికుల సమ్మెలొ పాల్గొని మద్దతు ప్రకటించారు. వీరితో పాటు సిపిఐ, ఏఐటియుసి నాయకులు పిఎల్.నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్‌లు కార్మికులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

వంటా వార్పులతో కార్మికులు వినూత్న నిరసన

మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ పారిశుద్ధ్యకార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద గత మూడు రోజులుగా సమ్మె చేపడుతున్నారు. శుక్రవారం వంటా, వార్పులు చేస్తూ వినూత్న నిరసనలు చేపట్టారు. వీరికి సంఘీభావంగా జనసేన పార్టీ రాలయసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి వంటా వార్పుల్లో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. న్యాయమైన సమస్యల కోసం కార్మికులు చేస్తున్న సమ్మెకు అందరూ సంఘీభావం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, మస్తాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, నాయకులు ముబారక్, తిరుమల, నాగరాజు, వృద్విరాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగుస్కూల్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అవగాహన

మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని కోళ్ళబైలు గ్రామ పంచాయితీ అమ్మచెరువు మిట్ట నందుగల వెలుగు ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా ఓటు ఎలా వేయాలో అవగాహన నిర్వహించారు. మున్సిపల్ అధికారులు సహదేవ, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శరత్‌కుమార్‌రెడ్డిలు ఓటింగ్ మిషన్‌ను పెట్టి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటు ఎలా లెక్కింపడుతుందో అనే ప్రక్రియను డెమో ద్వారా 18ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరికి తెలిపారు. వృద్ధులు డెమో ద్వారా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వెలుగు స్కూల్ కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

దొడ్డిపల్లి ఆనంద్ జన్మదిన వేడుకలు

రామసముద్రం, జనవరి 5 ప్రభాతవార్త :

మండలంలోని టిటిడి కళ్యాణ మండపంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు, వైఎస్ఆర్ సిపి యువ నాయకులు దొడ్డిపల్లె ఆనంద్ జన్మదినాన్ని ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు కేక్‌కటేచేసి పంచుకొన్నారు.ఈ వేడుకల్లో గెవన్న, చిన్నరెడ్డప్ప, శ్రీనివాసులు, రెడ్డప్ప, పవన్, చలపతి, శివరాజ్, ప్రకాష్,వెంకేష్, కత్తి వాలెప్ప, క్రిష్ణప్ప, సుబ్బిరెడ్డి శీనా నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల అధ్యక్షులుగా జయరామిరెడ్డి

ప్రధాన కార్యదర్శి మోహన్

నిమ్మనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండల ఎస్టీయూ నూతన కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరగింది. ఈ సమావేశానికి ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల మదుసూదన, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నికల్లో మండల అధ్యక్షలుగా సి. జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.మోహన్, గౌరవ అధ్యక్షులుగా ఇబ్రహీం, ఆర్థిక కార్యదర్శిగా గురుమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌టియూ నాయకులు శ్రీనివాసులురెడ్డి, కె.రమణారెడ్డి, మధుబాబు, మురళీక్రిష్ణ, రాఘునాథ్‌రెడ్డి, సుదర్శన్‌లు పాల్గొన్నారు.

బావనారాయణ నగర్ రామాలయానికి చేరుకున్న అయోధ్యరామ మందిరం స్వామి వారి అక్షింతలు

బద్వేల్ రూరల్, జనవరి 5 ప్రభాతవార్త

అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన శ్రీరామచంద్రుల స్వామి వారి అక్షింతలను శుక్రవారం పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మైదుకూరు రోడ్డు భవనారాయణ నగర్ కుమ్మరోళ్ల ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన రామాలయానికి స్వామివారి అక్షింతలను ప్రత్యేక బ్యాండ్ మేళా తాళాలతో ఊరేగింపుగా జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ స్వామి వారి అక్షింతలను పలువురు భక్తులు తాకుతూ భక్తిశ్రద్ధలతో తీసుకువెళ్లడం జరిగింది, ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ నాయకులు రామకోటిరాజు ,సాకి ఈశ్వరయ్య, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, కొండపల్లి సుభాష్ కుమార్, తో పాటు పలువురు మాట్లాడుతూ బద్వేల్, గోపవరం, అట్లూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి అయోధ్య శ్రీరామచంద్రుని దేవాలయం నుండి వచ్చిన అక్షింతలను ప్రతి గడపకు చేర్చే విధంగా కృషి చేస్తామన్నారు, కావున ప్రజలందరూ కూడా స్వామివారి అక్షింతలను స్వీకరించి ఈ నెల 22,వ తారీఖున అయోధ్యలో జరగబోయే శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవము నాడు స్వామివారి వద్ద ఉంచుకొని అక్షింతలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో భావనారాయణ నగర్ రామాలయం కమిటీ సభ్యులు కంభం గురుస్వామి, పోట్లదుర్తి శంకరయ్య,రమేష్, పాలెం పల్లె సుబ్బరాయుడు, ఉదయగిరి బ్రహ్మయ్య, కల్లూరి వెంకటసుబ్బయ్య, పాలెం పల్లె నడిపి సుబ్బరాయుడు, మాపూడూరు వెంకటసుబ్బయ్య, గోడ్లవీటి నడిపి గురయ్యా, గోడ్లవిటి వెంకటయ్య, పాలెం పల్లె సురేష్, తో పాటు పలువురు స్వామివారి అక్షింతలను భక్తిశ్రద్ధలతో ర్యాలీగా తీసుకువెళ్లి వార్డులో ప్రతి హిందూ కుటుంబానికి స్వామివారి అక్షింతలను స్వామివారి ఫోటోలు మరియు కరపత్రాన్ని అందజేసి పవిత్రమైన స్వామి వారి అక్షింతలను ప్రతి ఒక్కరు కూడా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని సద్వినియోగం చేసుకోవాలని అనంతరం వారు స్వామివారి అక్షంతలను ఎలా వినియోగించుకోవాలిది వివరించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ములకలచెరువు, జనవరి 5 ప్రభాతవార్త :

అన్నివర్గాల అభివృద్ధి చెందాలంటే వైకాపాతోనే సాధ్యమని వేపూరికోట సర్పంచ్ సునీత సుదర్శన్‌రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితునికి సిఎం సహాయనిధి చెక్కును శుక్రవారం పంపిణీ చేశారు. తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల ప్రమాదంలో వేపూరికోట పంచాయితీ, పెద్దపల్లికి చెందిన ఆదినారాయణ తీవ్రంగా గాయపడ్డారు. ఎమ్మెల్యే సహకారంతో రూ.2,70లక్షలు సిఎం సహాయనిధి నుంచి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత సుదర్శన్‌రెడ్డి, వైసిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, భయ్యారెడ్డి సచివాలయ సెక్రటరీ సుకన్య పాల్గొన్నారు.

రెడ్డివారిపల్లెలో సురక్ష కార్యక్రమం

నిమ్మనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన సురక్ష-2 కార్యక్రమంలో 82మంది రోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిరావు, వైద్యాధికారి సురేష్‌బాబు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యేచే పింఛన్లు పంపిణీ

నిమ్మనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లె సచివాలయంలో మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా అధ్యక్షతన ఫించన్లు పంపిణీ కార్యక్రమం జరగనున్నట్లు ఎంపిడిఓ శేషగిరిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన ఫించన్‌దారులు హాజరు కావాలని ఆయన కోరారు.

గోపాల్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ములకలచెరువు, జనవరి 5 ప్రభాతవార్త :

ములకలచెరువు మండలంకు చెందిన బాజపా నాయకుడు గోపాల్‌రెడ్డిని శుక్రవారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిరోజుల క్రితం మండలంలోని చౌడసముద్రం సమీపంలో పార్టీ కార్యక్రమంలో పాల్గొని స్వగ్రామానికి వస్తున్న గోపాల్‌రెడ్డిపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గోపాల్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. మండలంలో మంచి గుర్తింపు పొందిన వ్యక్తిపై దాడికి పాల్పడడం సరికాదని తెలిపారు. ఈయనతో పాటు నాయకులు రవిశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు : రూ.36830 స్వాదీనం

పీలేరు,జనవరి5ప్రభాతవార్త

కలకడ మండలం బాలయ్యగారిపల్లె పంచాయతీ నాయనవారిపల్లెకు తూర్పున కిలోమీటరు దూరంలో వేపచెట్టు కింద జూదమాడుతున్న విషయం తెలిసి తాము దాడులు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈసందర్భంగా అక్కడ లోపల బయట అని మంగతాయా జూదము ఆడుచున్న 8 మందిని పట్టుకున్నామని చెప్పారు. వారి వద్ద నుంచి రూ.36830లను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈదాడులలో ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబుల్ రఘు,హరిబాబు, కానిస్టేబుల ్ రమేష్,తాతయ్య, యూనస్,హోంగార్డు నాగిరెడ్డిరమేస్‌లు పాల్గొన్నారు.

సిమెంటు నిర్మాణానికి భూమి పూజ

పీలేరు, జనవరి 5 ప్రభాతవార్త

పీలేరులోని తిరుపతి రోడ్డు నాయీ బ్రాహ్మణ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మానానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. మొత్తం 130 మీటర్లు రోడ్డు వేస్తుండగా అందులో ఎంపీ మిధున్‌రెడ్డి నిధులతో 95 మీటర్లు, పంచాయతీ నిధులతో 35 మీటర్లు వేస్తున్నట్లు సర్పంచి షేక్‌జీనత్‌షఫి తెలిపారు. ఇందుకు గాను భూమి పూజ నిర్వహించి పనులు మొదలుపెట్టారు. కార్యక్రమంలో ఎంపీ పిఆర్‌ఓ ఉదయ్, వైకాపా నాయకులు ప్రదీప్,వార్డు సభ్యులు హబీబ్, సాజహాన్ తదితరరులు పాల్గొన్నారు.

తువ్వపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

కేవీపల్లె,జనవరి5ప్రభాతవార్త

మండలంలోని తువ్వపల్లె గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో డీఎంహెచ్‌ఓ కొండయ్య,డాక్టర్ లోకవర్ధన్, డాక్టర్లు ఉషశ్రీ,పావనగౌరీ, హరిలు 273 మందికి వైద్య పరీక్షలునిర్వహించారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈశిబిరాన్ని రాష్ట్ర ఆరోగ్యశ్రీ కార్యనిర్వహణాధికారి బాలాజీ తనికీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, సర్పంచి ఆనందరెడ్డి,గజ్జెలశీన్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ,టీమ్‌లీడర్‌జూకాఉల్లా,సచివాలయసిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేడు నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని శ్రీవారినగర్‌లో వెలిసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి జన్మనక్షత్రం స్వాతినక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయనిర్వాహకులు రమేష్‌స్వామి తెలిపారు. ఉదయం అభిషేకాలు నిర్వహించబడుతాయన్నారు. పూజలు సందర్భంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలు చేయబడుతుందన్నారు. భక్తాదులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.

20 మంది గురుకుల పాఠశాల విద్యార్థులకు బంగారు పతకాలు

రామాపురం, జనవరి 5, ప్రభవార్త:

రంగోత్సవంలో భాగంగా బాంబేలో సెప్టెంబరు-23న జరిగిన నేషనల్ డ్రాయింగ్ కింద అన్నమయ్య జిల్లా రామాపురం మండలం డా.అంబేద్కర్ గురుకుల పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులకు బంగారు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ వీవీ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ డ్రాయింగ్ క్యామిటేషన్‌కు తమ పాఠశాల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 20 మంది విద్యార్థులు మాత్రమే పతకాలు అందుకున్నారన్నారు. ఈ పతకాలతో పాటు విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారన్నారు. గురుకుల పాఠశాల సిబ్బందికి విద్యార్థులకు ఆర్ట్ మాస్టర్ ఆనంద రాజుకు ఆయన అభినందనలు తెలిపారు.

నాసిరకంగా డ్రైనేజి, సీసీ రోడ్ల నిర్మాణాలు

వేంపల్లె, జనవరి 5, ప్రభాతవార్త ః

వేంపల్లెలో జరుగుతున్న డ్రైనేజి, సీసీరోడ్ల నిర్మాణాలలో నాణ్యత కొరవడి, నాసిరకంగా ఉన్నాయని తెదేపా సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక టీడీపీ నేతలతో కలిసి ఆయన డ్రైనేజి, సీసీరోడ్ల పనులను పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా వేంపల్లెలో ఒక ప్రణాళిక ప్రకారం పనులు చేయడం లేదన్నారు. క్యూరింగ్ చేయకపోవడం వల్ల నాణ్యత కొరవడుతోందన్నారు. తాగునీటి పైపులైను పనులు చేయకుండా డ్రైనేజి పనులు చేయడం విడ్డూరంగా ఉందనానరు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అల్లాబకాష్, ఇలియాస్, హబీబ్, వల్లిసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

ఈడిగ సంఘం బలోపేతానికి కృషి

వేంపల్లె, జనవరి 5, ప్రభాతవార్త ః

ఈడిగ సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషిచేద్దామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రవిశంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కడప పట్టణంలోని విశ్వేశ్వరయ్య భవనంలో ఆ సంఘం కార్యదర్శి సుబ్రహ్మణ్యం గౌడ్, యువజన అధ్యక్షుడు జగదీష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు ఐకమత్యంతో పనిచేస్తామన్నారు. ప్రతి మండల పరిధిలో 5ఎకరాల స్థలం కేటాయించాలని, అందులో నీటివసతి, హైబ్రిడ్ ఈతచెట్లు ఇవ్వాలని కోరారు. 50ఏళ్లు పైబడిన ఈడిగ కుటుంబ పెద్దకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రాధికగౌడ్, డైరెక్టర్లు రామచంద్ర, సురేష్, గంగాధర్‌గౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈశ్వరీదేవి ఆరాధన ఉత్సవం

చిట్వేలి, జనవరి 5 ప్రభాతవార్త

కాలజ్ఞాని బ్రహ్మశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మనవరాలు శ్రీ ఈశ్వరీదేవి ఆరాధన మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. రాష్ట్ర నలుమూలల నుంచి ఈశ్వరమ్మ మాలలు ధరించి పెద్దఎత్తున భక్తులు చిట్వేలి ప్రధాన వీధుల గుండా ప్రత్యేకంగా అలంకరించిన రథంలో అమ్మవారిని ఊరేగింపు నిర్వహిస్తూ మండల పరిధిలోని కెఎస్ అగ్ర

గడికోట ద్వారకనాథ్‌రెడ్డికి అభినందనల వెల్లువ

రామాపురం, జనవరి 5, ప్రభాతవార్త:

అమరావతిలోని తెదేపా కార్యాలయంలో మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో బుధవారం చేరిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి శుక్రవారం ఉదయం రామాపురం మండలంలోని తన స్వగృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు ద్వారకనాథ్‌రెడ్డికి తెదేపాలో చేరిన సందర్భంగా ఆయనను కలిసి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షులు రవీంద్రబాబు, మాజీ జడ్పీటీసీ నాగసుబ్బా రెడ్డి, అనుంపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, గాలివీడు మండల మాజీ ఎంపీపీ ప్రభాకర్ నాయుడు, రామాపురం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అయోధ్యపురం భూషణ్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, ఆంజనేయులు, రెకం రాజశేఖర్, రేఖం శివయ్య, లోకేష్, ధర్మయ్య, చాన్‌బాషా, ముప్పాల వెంకట రామరాజు, శంకరయ్య, బండారు సాయి, ప్రసాద్, మద్దిరేవుల బాబురెడ్డి, కాంట్రాక్టర్ రాజు, చంచర్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జయరాజు, సంబేపల్లె గోవర్ధన్‌రెడ్డి, సైదియ, హాల్ షేక్ నియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరం తనిఖీ చేసిన రాష్ట్ర సీఈవో

కలికిరి, జనవరి 5, ప్రభాతవార్త:

కలికిరి మండలంలో కలికిరి పంచాయతీ సచివాలయం-1 పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏపీ రాష్ట్ర డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సీఈవో డి. కె.బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో రిజిస్ట్రేషన్ కౌంటర్‌ను సందర్శించారు. మొదటి విడతలో రెఫరల్ కేసులను పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమంలో లబ్దిదారులకు కంటి అద్దాల పంపిణీ యాప్‌ను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్‌ను పరిశీలించి వైద్యసిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం నూతన ఆరోగ్య శ్రీ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కలికిరికి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన సీఈవోకు అన్నమయ్య జిల్లా డా.వైఎస్ఆర్ కోఆర్డినేటర్ డా.లోకవర్ధన్, డీఎంహెచ్‌వో డా.కొండయ్య, ఎంపీడీవో గంగయ్యలు అన్నమయ్య వాగ్దేయకారుడు జ్ఞాపికను సీఈవోకు అందించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య, మేడికుర్తి వైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప, కలికిరి సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా.పవన్‌కుమార్, స్పెషలిస్టు డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి, కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సీహెచ్‌వో ఇందిరా దేవి, హెల్త్ ఎడ్యుకేటర్ మొహమ్మద్ రఫీ, టీం లీడర్ జాకోబ్‌ఉల్లా, ఈవోఆర్డీ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పెన్షన్లతో అవ్వతాతల్లో మనోధైర్యం

పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :

ప్రభుత్వం కొత్తగా పెంచిన రూ.3వేల పెన్షన్లతో అవ్వతాతల్లో మనోధైర్యం నెలకొందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో తొలుత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రూ.3వేలు పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నాలగన్నరేళ్ళ పాలనలో పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. విద్యా, వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అధికారులే ప్రజల వద్దకు వెళ్ళి పథకాలను అందిస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 100శాతం నెరవేర్చిన ఘనత దక్కిందన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలను పూర్తిగా విస్మరించారన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించి పథకలు యదావిధిగా కొనసాగేలా తీర్పు ఇవ్వాలన్నారు. చంద్రబాబుకు మతి భ్రమించి జగన్ కుటుంబంలోనే చిచ్చు పెడుతున్నారన్నారు. మంచిచేసే వారికి మళ్ళీ అవకాశం ఇవ్వాలని కోరారు. నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, రాష్ట్ర ఖనిజ సంపద మాజీ ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, వైస్ ఛైర్మెన్‌లు జింకాచలపతి, నూర్‌అజాం, ఎంపిపి వెలుగు రెడ్డమ్మచంద్రా, మాజీ డైరెక్టర్లు ఆనంద పార్థసారధి, తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు షరీఫ్, రఫి, ఇర్ఫాన్‌ఖాన్, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వైద్య సేవలు

దువ్వూరు, జనవరి 5, ప్రభాతవార్త:

గ్రామాల్లోని పేదలకు తమ ఇళ్ల వద్దకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా ఆరోగ్యాధికారి శశిభూషణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నపుసాత్రవుపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి 8 రకాల వైద్య పరీక్షలు చేసి వాటికి చెందిన 62 రకాల మందులు కూడా అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష-2 ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 302 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.వికసిత, శ్రీలత, గాయత్రి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యసిబ్బంది రాజగోపాల్, మేరీ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, జనవరి 5 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని 21 పంచాయతీల్లో ఉన్న సర్పంచ్‌లకు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డిలు వీధి లైట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చక్కటి వీధిలైట్లు అమర్చుకుని గ్రామాల్లో చీకటిని పారదోలి కాంతులతో గ్రామాలను ఆధునీకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా అత్యంత విలువైన వీధిలైట్లను సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి నాగార్జున, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహాశక్తి మహిళలకు వరం

పులివెందుల, జనవరి 5, ప్రభాతవార్త :

తెదేపా మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకం మహిళలకు వరం అని తొండూరు మండల తెదేపా ఇన్‌ఛార్జి జయభరత్‌రెడ్డి అన్నారు. తొండూరు మండలంలోని గుండ్లమడుగులో శుక్రవారం తన చరులతో కలిసి ఆయన బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు ప్రవేశపెట్టనున్న ఆరు పథకాలతో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని తెలిపారు. గ్రామస్థుల కష్టాలు తెలుసుకుంటూ ఈ రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బీటెక్ రవి సోదరుడు జోగిరెడ్డి, పట్టణ తెదేపా మాజీఅధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, మండల కన్వీనరు శివమోహన్ రెడ్డి, కంచిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్షించిన ఓఎస్డీ

పులివెందుల, జనవరి 5, ప్రభాతవార్త :

ఉపాధి హామీ పనులపై ద్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డితో కలిసి పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి సమీక్షలు నిర్వహించారు. పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనిదినాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. చక్రాయపేట సురభి నాటకానికి దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందని, అలాంటి కళారూపాన్ని పులివెందులలోని రాణితోపులో ఈనెల 13నుండి 18వరకు ప్రదర్శించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళారూపాలకు ఆదరణ తగ్గినా కళారాధకుల హృదయాలలో వీటికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. సురభి నాటకాలను నేటి యువత తిలకించి అలనాటి వైభవం తెలుసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే వైకాపా లక్ష్యం

- మండల కన్వీనరు కె.చంద్ర ఓబుళరెడ్డి

వేంపల్లె, జనవరి 5, ప్రభాతవార్త :

ప్రజాశ్రేయస్సే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైకాపా మండల కన్వీనరు, ఏపీఐఐసీ డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇడుపుల పాయలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష2 కార్యక్రమాన్ని ఎంపీపీ లక్ష్మిగాయత్రితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం స్పెషలిస్టు డాక్టర్లు ప్రజలకు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలన కంటే ఈ ప్రభుత్వ పాలన బేషుగ్గా ఉందని, అన్నివర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. దివంగత వైఎస్ఆర్ విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ఆయన తనయుడు రెండింతల శ్రద్ధతో సేవలందిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో దివిజ సంపతి, ఈవోఆర్డీ మల్లికార్జునరెడ్డి, ఏవో సోమశేఖర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, వైద్యులు పృథ్వీ, స్వాతి సాయి, సచివాలయ కార్యదర్శి శ్రీనివాసులు,కన్వీనరు పోతిరెడ్డి శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన సెక్టోరియల్ అధికారి

ముద్దనూరు, జనవరి 5, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం జనరల్ ఎలక్షన్స్ రూట్ నెంబర్ 24కు సంబంధించిన మండల వ్యవసాయ అధికారి మరియు సెక్టోరియల్ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి శుక్రవారం నాడు కె.తిమ్మాపురం, రాజుగురువాయపల్లె గ్రామాల్లోని పోలింగ్‌స్టేషన్ బూతులను పరిశీలించి తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా సెక్టోరియల్ అధికారి యమ్.వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆయా పోలింగ్ స్టేషన్ నెంబర్లు సక్రమంగా ఉన్నాయా, అలాగే పోలింగ్‌స్టేషన్‌లో కనీస వసతులు అనగా గాలి, వెలుతురు, అలాగే కరెంట్, ఫ్యాన్లు, పవర్ సప్లై సాకెట్లు, టాయిలెట్‌లు, నీటివసతి, అలాగే వికలాంగులు, వృద్ధులు గల ఓటర్లు వచ్చినప్పుడు ఎక్కేందుకు అనుకూలమైన ర్యాంపులు, అలాగే పోలింగ్‌స్టేషన్‌లో పోలింగ్ బూతులు ఏర్పాటుకు కావాల్సిన ఫర్నీచర్, అలాగే రూట్‌మ్యాప్ మొదలగు అంశాల గురించి ఆయా పోలింగ్ బూతుల బీఎల్ఓలు మరియు గ్రామ వీఆర్ఓలతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా ఓటర్లు వచ్చినప్పుడు వారికి కావాల్సిన కనీస వసతులు మొదలగు వాటి గురించి ఎక్కడా అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కడైన వసతులు సరిగా లేకుంటే వాటిని పరిశీలించి, వాటిని మరమ్మత్తులు చేయిస్తామని అలాగే ఆయా గ్రామాల్లో గతములో ఎలక్షన్ సమయంలో ఎక్కడైన సమస్యలు జరిగాయా లేక సమస్యలు ఏమైన వస్తాయా అని తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్ఓ శివ ప్రసాద్, బిఎల్ఓ అనిధర్, సిబ్బంది కీర్తి,జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

న్యాయమూర్తి కె.లత

నందలూరు, జనవరి 5 ప్రభాతవార్త

మండల సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, నందలూరు న్యాయమూర్తి కె.లత దుర్గాపురం ఎంజెపిఎపిబిసి రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో విద్యార్థులకు గల సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వంటశాల, భోజనాలను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, సెక్యూరిటీ మెజర్స్‌ని, సిసి కెమెరాలను పరిశీలించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. తాజా కూరగాయలు, ఉల్లి, పచ్చిమిర్చి, టమోటా, గుడ్లు కాంట్రాక్టర్ అందజేయడంలేదని తెలుసుకుని కొంత అసహనం వ్యక్తం చేశారు. మరి పిల్లలకు ఏమి పెడతారని సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులతో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలని, ఎటువంటి సమస్యలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు జీవితాన్ని కాలరాస్తాయని తెలియజేశారు. ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణతో అలవర్చుకోవాలని, విద్యార్థిదశ అత్యంత కీలకమైనదని తెలిపారు. యువత ఆకర్షణకు లోనుకాకుండా సన్మార్గంలో నడవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాన్ని అధరోహించాలంటే తల్లిదండ్రులు, గురువులు చెప్పినవి వినాలని, చెప్పినవి క్రమశిక్షణతో అలవరుచుకోవాలన్నారు. సెల్‌ఫోన్ వాడరాదని, వాట్సాప్ చాటింగ్, ఆన్‌లైన్ చాటింగ్ చేస్తే నేరాలు ఇచ్చినవారు అవుతారని తెలిపారు. ప్రతిఒక్క విద్యార్థి సేఫ్ ఎన్విరాన్‌మెంట్‌లో సేఫ్‌హ్యాండ్స్‌లో ఉంటూ బాగా చదువుకొని అనుకున్నవన్నీ సాధించాలని తెలిపారు.

మాజీ సర్పంచ్ వెంకట సుబ్బారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

రామాపురం, జనవరి 5, ప్రభాతవార్త:

మండలంలోని కల్పనాయుని చెరువు మాజీ సర్పంచ్ వెంకట సుబ్బారెడ్డి గుండెకు స్టెంట్ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. శుక్రవారం ఉదయం కల్పనాయుని చెరువులో వెంకట సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి ఆరోగ్యవంతుడుగా కావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సర్పంచ్ వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి, డైరెక్టర్ హుసేనయ్య, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకట రమణ, రామయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి రూ.25లక్షల ఎంపీ నిధులు

ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 5, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె పంచాయతీ రామాపురం గ్రామంలో సీఎస్ఐ చర్చి నిర్మాణానికి కడప ఎంపీ నిధుల నుండి రూ.25లక్షలు మంజూరు పత్రం స్థానిక చర్చి పెద్దమనుషులకు శుక్రవారం ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిలు అందచేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు సమన్యాయం జరుగుతుందన్నారు. గతంలో తనతో పాటు రామాపురంలోని స్థానిక వైసీపీ నాయకులు గ్రామ పెద్దలు కలిసి చర్చి విశయమై ఎంపీ అవినాష్‌రెడ్డితో నిధులను చేయాలని కోరామన్నారు. స్పందించిన ఎంపీ అవినాష్‌రెడ్డి రూ.25లక్షలు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఈ సంధర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు బంగారురెడ్డి, ఖాజా మొహీద్దీన్, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అధికారులు చట్టానికి లోబడి పనిచేయాలి

టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 5, ప్రభాతవార్త:

నిర్వహణలో అధికారులు నిబద్ధదతో వ్యవహరించాలని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డులోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బూతు వారీగా దొంగ ఓట్లు, మృతుల ఓట్లు, డబుల్ ఓట్లు ఉన్న వారి డేటాను తాను ప్రత్యేక బృందాలతో తెప్పించుకొని ఆధారాలతో సహా ఫిర్యాదుచేశానని, ఈ విశయమై ప్రొద్దుటూరు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రామ్‌మోహన్‌ని ఎన్నికల కమీషన్ సస్పెండ్ చేసిందని వివరించారు. అధికార పార్టీ వారి వొత్తిడి వలన ఆయన సరిగా స్పందించలేదని, ఓటు తొలగించలేదని తెలిపారు. తన ఫిర్యాదు ఎన్నికల సంఘం స్వీకరించి దర్యాప్తు చేసి సస్పెండ్ చేసిందని స్పష్టం చేశారు. తనపై అక్రమ కేసులు నమోదుచేశారని, ప్రభుత్వాలు శాశ్వితం కాదని, రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో నిజనిజాల నిర్ధారణ చేయిస్తామని వివరించారు.ట్రబుల్ మాంగ్లర్స్ అని టిడిపి వారినే టార్గెట్ చేశారు. గూగుల్ మ్యాప్ ద్వారా సమాచారం సేకరించామని, త్వరలో ఇచ్చిన బలమైన ఆధారాల ద్వారా సీఐ ఇబ్రహీంపై చర్యలు తప్పవన్నారు. అందరు సీఐలకు తానే బాస్‌గా ఇబ్రహీం వ్యవహరిస్తున్నారని, మరి ఎస్ఐపై దాడి చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, ప్రజల జోలికి వస్తే తాను ఉపేక్షించనని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలకు వారి కటుంబాలపై మితిమీరిన జోక్యం చేసుకుంటే పై అధికారులకు ఫిర్యాదుచేస్తానని, పోలీసులు ఇది గుర్తుపెట్టుకొని పనిచేయలన్నారు.

18 ఏళ్లు నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గిరీష పియస్

రాయచోటి,జనవరి05,ప్రభాత వార్త :

దేశ భవిష్యత్తులో యువత పాత్ర చాలా కీలకమైందని జిల్లా కలెక్టర్ గిరీష పియస్ తెలిపారు. ఓటు హక్కు నమోదు, ఓటరు చైతన్యం పై శుక్రవారం రాయచోటి శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, ఈనాడు-ఈటివి ఆధ్వర్యంలో 18 ఏళ్లు నిండిన యువత, విధ్యార్థుల కోసం ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం దేశ సైనికుల సంక్షేమ నిధి కొరకు కళాశాల తపరున విధ్యార్థులు సేకరించిన విరాళం రూ.30వేల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమమంలో ఆర్డీఓ రంగస్వామి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందుని సందేశం యువతకు స్ఫూర్తి

చాపాడు, జనవరి 5, ప్రభాతవార్త:

భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడు అని ఆయన సందేశాలు నేటికి యువతకు స్ఫూర్తి కల్గిస్తాయని మండల విద్యాశాఖ అధికారులు రవిశంకర్, వంశీకృష్ణలు తెలిపారు. స్థానిక చాపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఈనెల 12న వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన సందేశాలు, జీవిత చరిత్రను తెలిపే ఫోటోల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నీటిని వివిధ బాషలలో వివిధపేర్లతో పిలుస్తారని, కానీ నీటిలో ఉండే పదార్థం ఒక్కటే అలాగే భగవంతుడు ఒక్కడే అని అన్ని మతాల సారం ఒక్కటే అని వివేకానందుల వారు సూక్తుల ద్వారా తెలిపినట్లు వివరించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహీద్దీన్, సిబ్బంది, విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

పాల కొండ్రాయుడును కలసిన మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి

రాయచోటి,జనవరి05,ప్రభాత వార్త :

మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ రెడ్డి శుక్రవారం రాయచోటి లోని మాజీ ఎమ్మెల్యే తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు ను కలసి దుశ్శాలవతో సత్కరించారు. అనంతరం మాజీ జెడ్పీ చైర్మెన్ బాల సుబ్రమణ్యంను కలసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనందరం రాయచోటి పట్టణంలోని బాబా దర్గా ఉరుసు మహోత్సవం సందర్భంగా సలావుద్దీన్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమమంలో ఆయన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి బాలసుబ్రమణ్యం తో కలసి పాల్గొన్నారు.

పేద ప్రజల అభివృద్ధే-జగనన్న ధ్యేయం

స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్-అజయ్ బాబు రెడ్డి

రాజంపేట జనవరి 5 ప్రభాత వార్త:

రాష్ట్రంలోని పేద ప్రజలు, వృద్ధులైన అవ్వ,తాతల అభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రధాన ధ్యేయం అని ఎపి స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెంచిన పెన్షన్లు 3000 రూపాయలను కొత్తగా మంజూరైన వారికి పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా పెనగలూరు ఎంపీడీఓ వరప్రసాద్ పందులూరు పంచాయితీలోని చక్రంపేట హైస్కూల్లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెట్టిన నవరత్నాలు పథకాలను ఆదిలోని నెరవేర్చడం జరిగిందన్నారు. అదేవిధంగా పింఛను పెంపును కూడా ఏటా 250 రూపాయలు చొప్పున నాలుగు దఫాలుగా 1000 రూపాయలు పెంచి నేటికి 3000 రూపాయలు అందజేసి హామీని నిలబెట్టుకున్న ఎకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని ఆయన కొనియాడారు. అదేవిధంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి పేద ప్రజలు అభ్యున్నతి కోసమే పని చేశారన్నారు. నవరత్నాలను నవమాసాలు కాక ముందే నెరవేర్చి దేశంలోనే అత్యంత ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరొంది ఆంధ్రప్రదేశ్కి గర్వకారణాన్ని నిలబెట్టిన ముఖ్యమంత్రి వైఎస్జగన్మోహన్ రెడ్డే అన్నారు. 2000 ఉన్న ఫించన్ను అంచలంచలుగా ఇచ్చి హామీల ప్రకారం నేడు 3000 రూపాయల ఫించను అందజేస్తున్నాం అన్నారు. అనంతరం మంజూరైన మూడు వేల రూపాయలు కొత్త పింఛన్లను ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీధర్ రావు,మండల ఎవో పద్మభూషణ్ రెడ్డి,ఈవో పి ఆర్ డి జల్లి బాల కుమార్,ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమార్,ఏపీఓ మురళితో పాటు జడ్పిటీసి ఉదయగిరి సుబ్బారాయుడు,మండల కన్వీనర్ కేత చక్రపాణి నీటి సంఘం అధ్యక్షుడు గుడ్ల వీరపు నారాయణ